## బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి

సరస్వతీ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న మంత్రి




# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

ఆదివారం | 17 నవంబర్ 2024 | 11 పేజీలు


- మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి కూటమికి పట్టం కట్టండి..
- ప్రధాన మంత్రి మోడీ, ఆదాని కలిసి ముంబైని అధోగతి పాలు చేశారు
- మోడీపై నిప్పులు చెరిగిన రేవంత్
- నిజమైన ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసులం మనమే..
- మహా వికాస్ అఘాడి కూటమి
- అధికారంలోకి వస్తే మహారాష్ట్రలో తెలంగాణ తరహా ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం
- రాజురా ఎన్నికల సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఆకట్టుకున్న సీఎం రేవంత్ ప్రసంగం







# మోడీ, షిండేలను చిత్తుగా ఓడించండి

- మహారాష్ట్ర నుంచి ప్రభాతసమాచారం ప్రత్యేక ప్రతినిధి

మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరింది. వివిధ రాజకీయ పక్షాలు ప్రచారంలో ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాకు సరిహద్దుల్లో ఉన్న నియోజకవర్గాల్లో తెలంగాణ నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు. శనివారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాజురా, చంద్రపూర్, డిగ్రెస్ నియోజకవర్గాల్లో నిర్వహించిన ఎన్నికల సభలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని 12 గ్రామాలు రాజురా నియోజకవర్గం పరిధిలోకి వస్తున్నాయి. ఈ గ్రామాలపై రెండు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతుంది. రెండు రాష్ట్రాల పాలన ఈ గ్రామాల్లో సాగుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఓటేసిన ఆ గ్రామాలు ఇప్పుడు మహారాష్ట్రలో జరుతున్న ఎన్నికల్లో రాజురా నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకో బోతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి కూటమి ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి శనివారం రాజురా ఎన్నికల సభలో మాట్లాడి ఓటర్లను ఆకట్టుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీపై నిప్పులు చేరిగారు. మోదీ ఆదానితో కలిసి వాణిజ్య రాజధాని ముంబాయిని దివాలా తీశారన్నారు. ముంబై మురికివాడల్లో కార్మికులు దౌర్భాగ్య పరిస్థితి ఎదుర్కొంటున్నారన్నారు. మహారాష్ట్రలో మహా వికాస్ ఆగాడి కూటమిని గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామన్నారు.



సబ్ కా సాత్ సబ్ కా వికాస్..

## ఎన్డీఏ కూటమితోనే సాధ్యం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

సబ్ కా సాత్...సబ్ కా వికాస్, బాల్ ఠాక్రే ఆశయాలు ఎన్డీఏ కూటమితోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా నాందేడ్ జిల్లా డెగ్లూర్, పాలజ్‌లలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లా డారు. శివాజీ, అంబేద్కర్ పుట్టిన గడ్డపై అడుగుపెట్టడం ఆనందంగాఉందని పవన్ కళ్యాన్ అన్నారు.



- దుమ్ముతో జనం బేజారు
- అసంపూర్తి రోడ్డు పనులతో వాహనదారులకు ఇబ్బందులు
- ఇచ్చోడ మండలంలో నత్తనడకన కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్

## అసంపూర్తి దారిలో.. అవస్థల ప్రయాణం

8లో

ఇచ్చోడకు వన్నె వచ్చేలా చేపట్టిన ప్రధానరోడ్డు విస్తరణ పనులు నత్తకు నడక నేర్పేలా కొనసాగుతున్నాయి... పనులు ప్రారంభమైనప్పటి నుంచి నేటికీ అసంపూర్తిగా ఉన్నాయి.. నిలిచి రోడ్డు పనులతో నిత్యం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై భారీ వాహ నాలు వెళ్తున్న సమయంలో విపరీతంగా దుమ్ములేస్తుండ డంతో జనాలు బేజారవుతున్నారు. ఈ ప్రయాణ కష్టాలు ఎన్నాళ్లు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము కారణంగా పాదచారులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితులు దాపురించాయి.



## బాసర ట్రిపుల్ వద్ద హైటెన్షన్

- ట్రిపుల్ ఐటీ ముట్టడికి యత్నించిన ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు
- అన్ని మార్గాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు..
- ఎక్కడికక్కడే విద్యార్థుల అరెస్టు
- విద్యార్థులను విడిపించిన ఎమ్మెల్యే

## గ్రూప్-3 పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ఆదివారం, సోమవారం గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నారు. ఇందుకు పోలీస్ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. ఈ సంద ర్భంగా శనివారం జిల్లా పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో సిబ్బందికి విధులపై మార్గ నిర్దేశం చేశారు. గ్రూప్-3 పరీక్షల నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అభ్యర్థులు అధికారులకు సహకరించాలన్నారు.

## ప్రజల మేలు కోసమే సర్వే..

- అసమానతలు తొలగించేందుకు చర్యలు
- దుష్ప్రచారాలు నమ్మకండి.. కులగణన సర్వేలో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలి..
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





# నిఘా నీడలో బాసర ట్రిపుల్ ఐటీ

## ఎస్పీ నేతృత్వంలో ప్రత్యేక బందోబస్తు - ఎక్కడికక్కడే విద్యార్థుల అరెస్టు

*బాసర/ ముథోల్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)*

బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని ఆత్మహత్య జరిగిన రోజు నిరసన తెలిపిన ఎబీవీపి కార్యకర్తలపై దాడికి నిరసనగా శనివారం ఏబీవీపీ ట్రిపుల్ ఐటీ ముట్టడికి పిలుపునిచ్చింది. ట్రిపుల్ ఐటీ పరిసర ప్రాంతాల్లో, బాసరలో, బాసరకు వచ్చే ఆయా ప్రధాన కూడళ్ల వద్ద గట్టి భద్రతను పోలిసులు ఏర్పాటు చేశారు. ట్రిపుల్ ఐటీ ప్రధాన ద్వారం వద్ద పోలీసులు మూడు అంచెల భద్రతను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుండి ఏబీవీపీ కార్యకర్తలు వందల సంఖ్యలో బాసరకు చేరుకుంటున్నారన్న సమాచారం పోలీసులకు రావటంతో ఎక్కడికక్కడే విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు. జిల్లా ఎస్పీ ట్రిపుల్ ఐటీ దరిదాపుల్లోకి విద్యార్థి సంఘాల నాయకులు రాకుండా భద్రతను ఏర్పాటు చేయించారు. బందోబస్తు ను ఎస్పీ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. నిర్మల్ నిజామాబాద్ నుండి పోలీసులు భారీ సంఖ్యలో బాసరకు చేరుకొని బందోబస్తు నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం నుండి బాసరలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.

## విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

### సర్కార్‌పై బండి సంజయ్ సీరియస్

**బాసర, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**



నాయకులపై పోలీసులు, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఖండించారు. ఈ మేరకు శనివారం ప్రత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయాలని నిరసన చేస్తుంటే విచక్షణా రహితంగా దాడి చేయించడం దుర్మార్గమని మండిపడ్డారు. బాసర ట్రిపుల్‌లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. విద్యా ర్థులు చనిపోతున్నా పట్టించుకోరా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదని అడిగారు. విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని అన్నారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని.. అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

## మీరు ఎవరైతే నాకేంటి..?

### విలేకరుల పై కానిస్టేబుల్ జులుం..

బాసర ట్రిపుల్ ఐటీ ఉదంతం పై ఏబీవీపీ నాయకులు ముందస్తు హెచ్చరికలతో పోలీస్ శాఖ స్థానిక ట్రిపుల్ ఐటీ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఈ మేరకు అక్కడ కనుచూపుమేర ఎవరు కనిపించవద్దని విలేకరులు సైతం యూనివర్సిటీ ప్రధాన గేటు వద్దకు రావద్దని అక్కడున్న కానిస్టేబులు విలేకరుల పై జులుం చెలాయిస్తున్నారు. అక్కడున్న కానిస్టేబుల్ ఓ పత్రికాపై నువ్వు ఎవరైతే మాకేంటి సో వాట్ అంటూ దుర్భాషలాడాడు. అక్కడే ఉన్న జిల్లా ఎస్పీ జానకి షర్మిల సమక్షంలోనే నువ్వు ఏం చేసుకుంటావో చేసుకో అని కానిస్టేబుల్ దురుసుగా ప్రవర్తించాడు. ప్రజాస్వామ్యంలో మీడియా ఫోర్త్ పిల్లర్గా పరిగణించిన పోలీసులు అమర్యాదగా ప్రవర్తించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## ముందస్తు సమాచారంతో ఏబీవీపీ నాయకుల అరెస్ట్



బాసర ట్రిపుల్ ఐటీలో జరిగిన విద్యార్థి ఆత్మహత్య ఉదాంతంలో ఏబీవీపీ నాయకుల పై జరిగిన దాడిలో ఒకరు తీవ్రగాయాల పాలైన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనని సీరియస్ గా తీసుకున్న ఏబీవీపీ రాష్ట్ర సంఘం ఇదివరకే పాఠశాలల బందుకు పిలుపునివ్వగా ఈరోజు బాసర త్రిబుల్ ఐటీని ముట్టడించేందుకు తమ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో రైలు మార్గం ద్వారా బాసర చేరుకున్న దాదాపు 50 ఏబీవీపీ నాయకులను తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేసి ముథోల్ పోలీస్ స్టేషన్కు తరలించారు పోలీసులు. రోడ్డు మార్గం ద్వారా వచ్చే ఏబీవీపీ కార్యకర్తలను నిజామాబాద్ జిల్లా బార్డర్ వద్ద, ఇటు నిర్మల్ జిల్లా బోర్డర్ వద్ద పోలీసులు భారీ పహారా కాస్తున్నారు.

## ఏబీవీపీ కార్యకర్తలను అరెస్టు చేయడం అన్యాయం

### 160 మందిని అరెస్టు చేసిన పోలీసులు

**ముథోల్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ఏబీవీపీ కార్యకర్తలను అరెస్టు చేయడం అన్యాయమని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శనివారం ముథోల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఏబీవీపీ విద్యార్థులను విడిపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపితే అరెస్ట్ చేయించడం ఏంటని ప్రశ్నించారు. ఇటీవల బాసర ట్రిపుల్ ఐటీ ముందు ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేపడితే అక్కడి సెక్యూరిటీ ఏబీవీపీ కార్యకర్త సాయినాథ్ పై లాఠీఛార్జ్ చేసి తీవ్రంగా గాయపరిచిన విషయంతెలిసిందే. ట్రిపుల్ ఐటీ ముట్టడికి ఏబీవీపీ పిలుపును ఇవ్వ డంతో పోలీసులు ఉదయం నుంచి ఏబీవీపీ కార్యకర్తలను అరెస్టు చేశారు. హైదరాబాద్ నిజామాబాద్ పలు ప్రాంతాల నుండి ఏబీవీపీ కార్యకర్తలు తరలిరాగా బాసరలో వారిని అరెస్టు చేసి ముథోల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఏబీవీపీ కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం ఎ. ఎస్. పి. అవినాష్ కుమార్ తో మాట్లాడి వారిని విడిపించారు. బాసర రైల్వే స్టేషన్ కు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయించి, ఏబీవీపీ కార్యకర్తలను పంపించారు. ప్రజాస్వామ్యం బద్దంగా నిరసనలు తెలుపుతుంటే అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు. ట్రిపుల్ ఐటీలో సమస్యల రాజ్యమేలుతుంటే, పట్టించుకోవాల్సింది పోయి ఆందోళన చేస్తున్న వారిని అదుపులో తీసుకోవడం ఏంటన్నారు. ట్రిపుల్ ఐటీలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఏబీవీపీ కార్యకర్తలకు బీజేపీ అండగా ఉంటుందన్నారు.



## బాసర రైల్వే స్టేషన్‌లో.. పటిష్ట పోలీస్ భద్రత

బాసర ట్రిపుల్ ఐటీని ముట్టడించాలని ఏబీవీపీ పిలుపు మేరకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. రైలు మార్గం గుండా వచ్చే కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేయడానికి బాసర రైల్వేస్టేషన్ లో పోలీసు బందోబస్తును భారీ స్థాయిలో మోహరించారు. బాసర మీదుగా వెళ్లే ప్రతి రైలు నుంచి దిగే ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. విద్యార్థి సంఘాల నాయకులని అనుమానం వస్తే అరెస్ట్ చేసి సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



## పట్టువీడని ఏబీవీపీ నాయకులు

### గోడదూకి క్యాంపస్‌లోకి ప్రవేశం..



బాసర ట్రిపుల్ ఐటీ కనుచూపు మేర పోలీసులు పహారా కాస్తున్న.. రైల్వే స్టేషన్‌లో సైతం భద్రత ఏర్పాటు చేసి కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నా తమ పట్టు వీడలేదు ఏబీవీపీ కార్యకర్తలు. యూనివర్సిటీ గోడ సైతం లెక్కచేయకుండా దూకారు. విద్యార్థుల అవస్థలు ప్రభు త్వానికి ప్రజలకు తెలియజేయడానికి అప్పట్లో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి గోడ దూకి వచ్చింది సరైన ప్రక్రియ అయితే.. వీళ్ళు చేసింది సరైన విధానమే అంటున్నారు.

## ప్రగతి కొనసాగాలంటే బీజేపీకి ఓటు వేయండి

### మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్‌నగర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా కుంగడ గ్రామంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డా.మిలింద్ రాంజీ నరోటేకి మద్దతుగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలోని భాజపా కూటమి ఆధ్వర్యంలో విదర్భా ప్రాంతం చాలా అభివృద్ధి చెందిందని, ఈ అభివృద్ధిని కొనసాగించాలంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అవినీతిమయమైన కాంగ్రెస్ పాలనతో తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిందని, ఢిల్లీకి డబ్బులు పంపే పనిలో రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారని, ఆరు హామీల అమలు బుట్టదాఖలు చేసి ప్రజలను నిరాశా నిస్పృహల్లోకి నెట్టారని తెలిపారు. మరోసారి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన మహాయుతి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని మహారాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. అంతకు ముందు భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.మిలింద్ రాంజీ నరోటే గారితో కలిసి గిర్గావ్, నవర్గావ్ గ్రామాలలో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి, జి వేంకటేశ్వర్ రావు, విస్తారక్ సత్పుతే ఆకాష్, మండల అధ్యక్షులు ఆనంద్ భాండేకర్, గోవింద్ సర్డ, నందకిశోర్ కాబ్రా, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.





ఆదిలాబాద్ జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY
ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక

https: epaper.prabhathasamacharam.com




# ప్రజపాలన కళాయాత్రను విజయవంతం చేయండి

## అధికారులతో సమీక్షా సమావేశంలో ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో ప్రజాపాలన యేడాది పూర్తైన సందర్భంగా ప్రజా పాలన- ప్రజా విజయోత్స వాలను పురస్కరించుకుని జిల్లాలో ప్రజపాలన కళాయాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ఈనెల 19 నుండి తేది డిసెంబర్ 7 వరకు ప్రజా పాలన కళా యాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించడం జరిగిం దని తెలిపారు. దీనికి సంబంధించి సన్నాహక ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపైన కళాయాత్ర బృందం ప్రొఫె సర్ అలేఖ్య పుంజల, అంతడుపుల నాగరాజు రాష్ట్రమంతా పర్యటిస్తారని పేర్కొన్నారు. వీరు మన జిల్లాలో ఈనెల 22న ప్రజా విజయో త్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులచే జిల్లా లోని మండలాలు, మేజర్ గ్రామపంచాయ తీలలో రెండు టీములుగా ఈ నెల 19 నుండి డిసెంబర్ 7 వరకు గ్రామాల్లో తిరుగుతూ ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పిస్తూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుండి ప్రారంభమయ్యే విజయోత్సవాలకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించా రు. సమావేశంలో సీఈఓ జితేందర్, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ సాయన్న, టూరిజం ఆఫీసర్ రవీందర్, డీపీఆర్ఓ తిరుమల, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, డీపీఓ శ్రీలత, పీడీ మెప్మా మమత, కలెక్టరేట్ ఏవో రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ఆయన జిల్లా కేంద్రంలోని ఫిల్టర్ బెడ్‌ను సందర్శించి నీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరాలో ఎటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు తగి న చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు.



# వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ లో ఉన్న వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని హ్యాండీ క్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటి మహమ్మద్ ఇమ్రాన్ కోరారు. ఈ విషయమై శనివారం మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజును కలిశారు. పలు సమస్యలను కమిషనర్‌కు వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం వికలాంగుల చట్టాలపై పోస్టర్ ను కమిషనర్ కు అందజేశారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి పైసల్ అహ్మద్, పాల్గొన్నారు.



# సోమవారం ప్రజావాణి రద్దు

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**



సోమవారం గ్రూప్-3 పరీక్ష, జిల్లాలో నిర్వహి స్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే-సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వే సందర్భంగా ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేయడం జరిగిందనీ జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఒక ప్రకట నలో తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వ హించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని, ప్రజలు దీనిని గమ నించి అర్జీలతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ప్రకటనలో తెలిపారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను శనివారం ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని వడ్డెర కాలనీ, మహాలక్ష్మి వాడ తదితర కాలనీలలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశీ లించారు. ఈ సందర్భంగా సర్వేకు సంబంధించిన కు టుంబ వివరాలు నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీ లించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తప్పులు లేకుండా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులున్నారు.



# మహిళల సాధికారతే లక్ష్యం

**ఉట్నూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం మహి ళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి వారి ప్రగ తికి బాటలు వేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఉట్నూర్ మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రభు త్వం చర్యలు చేపడుతుందన్నారు. పాఠశాలలను అన్ని రకాలా అభివృద్ధి పరిచేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా మహిళ స్వయం సహాయక సంఘాలకు బాధ్యతలు అప్పగిం చినట్టు తెలిపారు. త్వరలో రాష్ట్రంలో సోలార్ వాటర్ ప్లాంట్ల పనులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించనున్నట్లు తెలిపారు. మహి ళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదింటి కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతో భరోసాను కల్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సకాలంలో బ్యాంకులో జమ చేసి, ఆ డబ్బులను అభివృద్ధి పనులకు వాడా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, అధికా రులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయిలో ఆర్ట్స్ విద్యార్థుల ప్రతిభ



**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఆర్బిఐ 90వ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో విద్యార్థులు ప్రవళిక, నిఖిత, శ్రీజ విఘ్నేశ్వరి రాష్ట్ర స్థాయిలో గెలుపొందారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.అతిక్ బేగం బృందం శనివారం కలెక్టర్ రాజర్షి షాను కలిశారు. ముం దుగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అం దించారు. జిల్లా నుండి రెం డు జట్లు ఆర్ట్స్, కామర్స్ కళాశాల విద్యార్థులు కావడంసం తోషకరమైన విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు తెలిపి జోనల్ స్థాయిలో కూడా గెలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్, వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, స్వప్న ఉన్నారు.

# గ్రూప్-3 పరీక్షకు సర్వం సిద్ధం

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఈ నెల 17, 18 ఆది, సోమవారాల్లో నిర్వహించబోతున్న గ్రూప్ - 3 పరీక్షకు అది లాబాద్ జిల్లా లో 29 సెంటర్ల లో 10,255 మంది అభ్య ర్థులు పరీక్ష వ్రాస్తున్నారని జిల్లా పాలనాధికారి రాజర్షి ఆన్నా రు. జిల్లాలో 29 సెంటర్లు, 10,255 మంది అభ్యర్థులు, సెంటర్లు అర్బన్ లో 14 , రూరల్ లో 4, మావల లో 10, జైనథ్ లో 1 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 29 చీఫ్ సూపరింటెండెంట్లు , రూట్ ఆఫీసర్,5, ఆయా శాఖల అధికారులు 29, అబ్జర్వర్స్ 30, ఐడెంటిఫై ఆఫీసర్ 95, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ 78, ఫ్లయింగ్ స్క్వాడ్ 10 నియమించడం జరిగిందనీ ఆన్నారు. అభ్యర్థుల ను పరీక్షా కేంద్రం లోనికి ఉదయం పరీక్షకు 8.30 కు మధ్యాహ్నం పరీక్షకు 1.30 కి అనుమతిస్తారు. కనుక అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని తెలిపారు. ఉదయం పరీక్షకు 9:30 కు మధ్యాహ్నం పరీక్షకు 2.30 కు పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేస్తారు. తర్వాత ఒక్క నిముషం ఆలస్యమైనా అభ్యర్థులను లోనికి అనుమతించరు. 163 (144) సెక్షన్ అమలు చేయడం జరిగిందని, కేంద్రల వద్ద 300 చదరపు మీటర్లలో ఈ సెక్షన్ అమలు లో ఉంటుందని, కేంద్రాల వద్ద ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని, జిరాక్స్ మిషన్ మూసివేయడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు సూచనలు అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్, బ్లాక్/ బ్లూ బాల్ పాయింట్ పెన్ తీసుకురావాలి. ఏదేని ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్/ డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డు/ పాన్ కార్డ్/పాస్ పోర్ట్ ) తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలి. హాల్ టికెట్ పై కలర్ ఫోటో అతికించుకోవాలి. ఒకే హాల్ టికెట్ ను మూడు పరీక్షలకు ఉపయోగించాలి. పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్‌లు, క్యాలిక్యులేటర్లు, పర్సులు, ఇతర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు. అభ్యర్థులు చెప్పులు వేసుకొని రావాలి. ఆభరణాలు ధరించి రాకూడదు, అభ్యర్థి వివరాలు ముద్రించబడిన పత్రంపై నలుపు/ నీలం బాల్ పాయింట్ పెన్నుతో బబ్లింగ్ చేయాలని, పరీక్షకు బయోమెట్రిక్ అటెండెన్స్ (వేలి ముద్రలు), ఫోటో తీసుకోవడం ద్వారా హాజరు నమోదు చేస్తారు. చేతి వేళ్ళకు మెహెందీ, టాటూలు పెట్టుకోవద్దు. చేతికి అవి ఉంటే బయోమెట్రిక్ పరికరం హాజరు గుర్తించదన్నారు. అభ్యర్థుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమయాను కూలంగా బస్సులు నడపాలని ఆయన సూచించారు.



మంచిర్యాల జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY
ప్రభాత సమాచారం Digital Edition

# క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

రూ. 23.75 కోట్ల వ్యయంతో క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు



**మంచిర్యాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల గోదావరి రోడ్డులోని మెడికల్ కాలేజీ ప్రాంగణంలో రూ. 23.75 కోట్ల వ్యయంతో క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణానికి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు శనివారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచిర్యాల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు తెలిపారు. 50 పడకల సామర్థ్యం గల ఆసుపత్రిలో ఎమర్జెన్సీ కేసులకు పరీక్షలు చేస్తారన్నారు. మంచిర్యాలను మెడికల్ హబ్‌గా మారుస్తామన్న హామీని అమలు చేస్తామని, ఈ నెల 21న పనులు ప్రారంభమవుతాయన్నారు. మంత్రులు దామోదర రాజనర్సింహా, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులు హాజరవుతారని తెలిపారు. రెండున్నరేళ్లలో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి విపక్షల విమర్శలకు తాళం వేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. డీఎంహెచ్‌వో హరీష్ రాజ్, జీజీహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ హరీష్ చంద్రరెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సులేమాన్, వైస్ ప్రిన్సిపాల్ రేఖ, మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేష్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## తేమ సాకుతో కొనుగోళ్లు బంద్

**లక్షెట్టిపేట, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)** మండలంలోని వరికొనుగోలు కేంద్రాలు ప్రారంభానికే పరిమితమయ్యాయి. తేమ పేరుతో కొనుగోళ్లలో కాలయాపాన చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం, అధికారులు తేమ పేరుతో కొనుగోళ్లు చేయడం లేదని, దీంతో పంట సాగు కోసం చేసిన అప్పులు, వడ్డీ పెరిగి భారంగా మారుతోందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

## బీసీల హక్కుల కోసం పోరాటాలు చేయాలి



**శ్రీరాంపూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలు తమ హక్కుల కోసం, బీసీ సంక్షేమం కోసం కలిసికట్టుగా నిర్విరామ పోరాటాలు చేయాలని ముస్కే సమ్మయ్య పిలుపునిచ్చారు. శనివారం శ్రీరాంపూర్ లోని ఆర్కే న్యూటెక్ గనిలో సింగరేణి కాలరీస్ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ సిద్ధం అజయ్, కో-కన్వీనర్లుగా గుంపుల హనుమంతు యాదవులను నియమించారు. ఈ నాయకత్వం అభ్యుదయ ఆలోచనలతో, కొత్త ప్రణాళికలతో బీసీ కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పడుతుందని, అలాగే సంఘానికి నూతన దిశను అందిస్తుందని ఆశించారు. కార్యక్రమంలో బుచ్చయ్య, లక్ష్మణ్, రమేష్, సాగర్ పాల్గొన్నారు.

## బాలుర హాస్టల్లో బోరుబావి ఏర్పాటు

**నెన్నెల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఏం రవీందర్ రెడ్డి జిల్లా షెడ్యూల్ కులముల ఆభివృద్ధి శాఖ ఉపసంచాలకులు, ఎం రవీందర్ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి నూతన బోర్వెల్ బావి త్రవ్వకాన్ని శనివారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ హాస్టల్లో గత కొంతకాలంగా నీటి ఎద్దడితో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే బోరు బావికి మంజూరు ఇచ్చారన్నారు. కలెక్టర్‌కు విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు అన్నదానం...



**బెల్లంపల్లి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లిలో రైల్వే స్టేషన్, కాల్ టెక్స్, బజార్ ఏరియా ప్రాంతాలలో శనివారంసనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు, వృద్ధులకు, అనాధలకు, సాయి భోజన్ అన్నదానం చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు శంకర్ -రాజేశ్వరి, ట్రస్ట్ మేనేజర్ సతీష్, సేవకులు ఈశ్వర్, కార్తీక్ పాల్గొన్నారు.

# సర్వేలో నిర్దేశించిన ప్రతీ అంశాన్ని పూరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కొరకు నిర్దేశించిన నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పూరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలో గల 3, 9, 15 వార్డులలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియ మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్లలోని అన్ని కుటుంబ సభ్యుల వివరాలను పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే కొరకు ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలోని ప్రతి అంశానికి సంబంధించి వివరాలు సేకరించాలని తెలిపారు. సర్వే నిర్వహించే ప్రాంతంలో ముందు రోజు సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్‌లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి



**బెల్లంపల్లి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి పట్టణ పరిధిలోని ఏఆర్‌హెడ్ క్వార్టర్‌కు ఎదురుగా ఉన్న సింగరేణి మ్యాగజైన్ స్థలంలో ఏర్పాటు అవుతున్న సోలార్ పవర్ ప్లాంట్‌లో స్థానిక బోధకుడు గ్రామ పంచాయతీకి చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే వినోద్ క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న బూధ,బూద కలాన్,కాశిరెడ్డిపల్లి, ఇందిరానగర్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ లో చిన్న బూధే,పెద్ద బూధే గ్రామాలకు చెందినటువంటి రైతులు సాగు చేసుకుంటున్నాటువంటి భూములు పోతున్నాయి. చదువుకున్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సంబంధిత విషయమై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు (ఎక్స్ ఎంపీపీ)తోంగల మల్లేష్, చిన్న బూదే గ్రామ ఎక్స్ సర్పంచ్ బరిగెల రఘు,సోమగూడెం ఎక్స్ ఎంపిటిసి వెంకటలక్ష్మి,ముత్తే మురళి కృష్ణ, ధరణి సత్య నారాయణ, కన్నాల ఎక్స్ సర్పంచ్ మంద అనిత,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యుడు అచ్చ శివాజీ వర్మ, జిల్లా జనరల్ సెక్రెటరీ సింగతి కిరణ్ కుమార్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ముడిమడుగుల మహేందర్, నాయకులు దుర్గం శ్రావణ్, ఇప్ప రవి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మెగా కంటి వైద్య శిబిరం

- కంటి చూపు అందించడమే సంకల్పం
- బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్



**బెల్లంపల్లి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వంద పడకల ఆసుపత్రి ఆవరణలో ఇవాళ ఎమ్మెల్యే కూతురు గడ్డం వర్ష ఆధ్వర్యంలో మెగా కంటి వైద్యం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో కలిసి గడ్డం వర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరికి కంటి చూపు ముఖ్యమన్నారు. చూపు మందగించిన వాళ్లకు ఉచితంగా అత్యంత విలువైన కంటి పరీక్షలతో చూపు ప్రసాదించడమే లక్ష్యం అన్నారు. నెన్నెల మండల ప్రజల కోసం ఈ మెగా క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. నియోజవర్గంలోని ప్రతి మండలంలో నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వారి సేవకే అంకితం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత, ఏసీపీ రవికుమార్, డీఎఫ్ఓ ఆశీస్ సింగ్, నెన్నెల ఎంపీపీ గట్టు మల్లేష్, కాంగ్రెస్ నాయకులు సూరి బాబు, చిలుములు శంకర్, ఆర్డీవో హరికృష్ణ, ఎంపీటీసీ హరీష్ గౌడ్, తహశీల్దార్ జ్యోత్స్న, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, బండి ప్రభాకర్ పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)** జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న గ్రూప్ -3 పరీక్ష కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్మాణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 15 వేల 38 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారి, పోలీస్ నోడల్ అధికారి, రీజియన్ కోఆర్డినేటర్లను నియమించడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్, రూట్, జాయింట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని, త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 2 గంటల లోపు పరీక్ష కేంద్రానికి రావాలని, ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, పాస్ పోర్టు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), హాల్‌టికెట్ వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ఓ. ఎం. ఆర్. విధానం ద్వారా జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు. ఈ నెల 17న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ -1, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ -2, 18వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-3 పరీక్షలు ఉంటాయని, ప్రతి పేపర్ 150 ప్రశ్నలు కలిగి 150 మార్కులకు ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం గదిలోనే ఉండాలని, పరీక్ష రాసిన అనంతరం ఓ.ఎం.ఆర్. షీట్లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం
# పోషకాహారం అందించాలి
### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కాగజ్‌నగర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులను వినియోగించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని తెలిపారు. మ్యాథ్స్ బోధించే ఉపాధ్యాయులు లేరని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని తెలిపారు.



# కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి



### కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కాగజ్‌నగర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలం సీతానగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపుకలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగు నీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టార్పాలీన్ కవర్లు, గన్ని సంచులు అందు బాటులో ఉంచాలన్నారు. నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. సన్నరకంకు మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. సన్నరకం ధాన్యం అధికంగా వచ్చే అవకాశం ఉంద న్నారు. అనంతరం కాగజ్‌నగర్ పట్టణంలో ఆది, సోమవారాల్లో నిర్వహించనున్న గ్రూపు-3 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పట్టణంలోని ఫాతీమా కాన్వెంట్ పరీక్షాకేంద్రాన్ని సందర్శించి గదులు, పరిస రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షగదుల్లో ఫర్నీచర్, ఫ్యాన్లు, వెలుతురు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌ను ఆదే శించారు. అనంతరం కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఈద్గాకాలనీలో కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్‌లలో ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ వివరాలను నిర్ణీత నమూనాలలో స్పష్టంగా నమోదు చేయాలని ఈ సందర్భంగా సర్వే సిబ్బందికి ఆయన సూచించారు. ఆయన వెంట జిల్లా సహకార అధికారి రబ్బాని, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మనో హర్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, తహ సీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కోర్సులకు అడ్మిషన్లు

**ఆసిఫాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో పారా మెడికల్ కోర్సులలో అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో పారా మెడికల్ కోర్సులైన డి.ఎం.ఎల్.టి.లో 30 సీట్లు, డి.ఎం.సి.జి.లో 30 సీట్లు ఉన్నాయని, ఇంటర్మీడియట్‌లో బి.పి.సి. పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఎం.పి.సి గ్రూపుల వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ లోగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని, 25న ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, డిసెంబర్ 2వ తేదీ నుండి తరగతులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ధ్రువపత్రాలు, బోనఫైడ్స్, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఫోటో దరఖాస్తు ఫారంతో దరఖాస్తు చేసుకోవాలని, 100 రూపాయలు చెల్లించాలని తెలిపారు. దరఖాస్తు ఫారంను ఆన్‌లైన్‌లో పొందవచ్చన్నారు.

# గ్రూప్-3 పరీక్షలకు పటిష్ట బందో బస్తు : జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు





### పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

**ఆసిఫాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఈ నెల 17, 18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల సందర్భంగా బందోబస్తు నిర్వహించబోయే పోలీస్ అధికారులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు సమావేశం నిర్వహించి పలు సూచనలు చేయడం జరిగింది. అనంతరం అసిఫాబాద్ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో వసతులను మరియు సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులందరూ నిర్ణీత సమయాన్ని కంటే ముందే పరీక్ష కేంద్రాల వద్ద ఉండాలని, పరీక్ష కేంద్రంలో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్క వ్యక్తి కచ్చితంగా గుర్తింపు పొందిన అధికారి నుండి ఐడి కార్డ్ కలిగి ఉండాలని లేనియెడల వారిని ఎట్టి పరిస్థితిలో పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరగదని తెలియజేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పరీక్షలు జరిగేలా చూడాలని బయోమెట్రిక్ మరియు అభ్యర్థి యొక్క ఐడెంటిఫికేషన్‌లో ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధితపై అధికారులకు తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయడం జరుగుతుందని, కావున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు కూడ గుమికుడి ఉండవద్దన్నారు. జిరాక్స్ సెంటర్,ఇతర దుకాణాలు మూసి ఉంచాలి. ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన రహదారులు కూడలిల వద్ద పరీక్షకు వచ్చే అభ్యర్థులకు మార్గ నిర్దేశం కోసం కొన్ని సూచన బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. గ్రూప్-3 సర్వీసెస్ పరీక్షలు రాసే అభ్యర్థులు నియమ, నిబంధనలు పాటించాలన్నారు.



### తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం
## రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా
# వెంకటేష్ నియామకం

**కాగజ్‌నగర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినట్లు కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ నూతన కార్యవర్గ ఏర్పాటులో భాగంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్ కు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకటి రాజకుమార్ నియామక పత్రం అందించారు. సంఘ పటిష్టతకు, బలోపేతానికి కృషి చేయాలని జిల్లా ఎన్నికలను నిర్వహించాలని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకటి రాజకుమార్ తెలిపారని అన్నారు.

# సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**సిర్పూర్ (టి), నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ సత్య నారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని లోనవెల్లి పారిగాం గ్రామలలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియనులో భాగంగా. ఎంపీడీఓ సత్య నారాయణ మాట్లాడుతూ సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలని, నిర్ణీత నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని తప్పనిసరిగా పూరించాలని తెలిపారు. సర్వే చేపట్టే ముందు రోజు సంబంధిత ఇండ్ల యజమానులకు ముందస్తు సమాచారం అందించి అవసరమైన పత్రాలతో సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వే సిబ్బంది వివరాల సేకరణలో ఎలాంటి పొరపాట్లు చేయకూడదని, వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## శైలజకు మెరుగైన వైద్యం అందించాలి
### మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ రావు



**కాగజ్‌నగర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
వాంకిడి మండలం ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురైన విద్యార్థిని శైలజకు ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలని మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురె శ్యామ్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని చౌదరి శైలజను శనివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుట్ పాయిజన్ కు కారకులైన వారిపై అధికారులు గానీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని, విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి విద్యార్థిని శైజలకు మెరుగైన వైద్యం అందించాలని లేని యెడల భవిష్యత్తులో జరిగే పరిణామాలకు అధికారులు, ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.

నిర్మల్ జిల్లా వార్తలు
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY
ప్రభాత సమాచారం
Digital Edition

# గ్రూప్-3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి





## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 17, 18వ తేదీలలో జరగనున్న గ్రూప్-3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. 17న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని, ఆ మరుసటి రోజైన 18వ తేదీన ఉదయం సెషన్‌లో పరీక్ష ఉంటుందని వివరించారు. జిల్లాలో మొత్తం 8124 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా మొత్తం 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాయని అన్నారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా కేంద్రాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు అనుక్షణం నిశిత పర్యవేక్షణ జరుపుతామని, సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

బయోమెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. టీజీఎస్ ఆర్టీసీ ద్వారా ఆయా రూట్లలో పరీక్ష సమయానికి చేరుకునే విధంగా బస్సులను నడపడం జరుగుతుందని తెలిపారు. ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, అనంతరం గేట్లు మూసివేస్తారని, మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించామన్నారు.

పరీక్షా సమయం ప్రారంభం నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్లకూడదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు.

# తేమశాతాన్ని నమోదు చేయాలి

**- వరి కొనుగోలు వేగవంతం చేయాలి - కలెక్టర్ అభిలాష్ అభినవ్**



**ముథోల్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
వరికొనుగోలు కేంద్రంలో రైతుల వరి దాన్యంకు సబందించి రోజువారీగా ధాన్యం తేమశాతాన్ని నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ అన్నారు.. మండల కేంద్రంలోని ముదోల్ లో గల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు గన్ని బ్యాగులు తదితరవివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండాతగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలు సలహా సూచనలు అందించారు. మండలంలోని ఆష్టా, రువ్వి, విట్టోలి, బ్రహ్మన్‌గాం గ్రామాల్లో వరి కోనుగోలు కేంద్రాలను తహశీల్దార్ శ్రీకాంత్ పరిశీలించారు. డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఏఓ అంజిపరసాద్,ఎడిఎ వినయ్ బాబు, తాసిల్దార్ శ్రీకాంత్ ,పి ఎస్ సి ఎస్ సి ఓ సాయరెడ్డి, ఏసిఓ నాగేశ్వరరావు,ఆర్ఐ నారాయణ రావు పటేల్, రైతులున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు

# ప్రక్రియను సాఫీగా నిర్వహించాలి





## కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో కలిసి అధికారులు, రైస్ మిల్లర్లతో కలెక్టర్ వేరువేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. సంబంధిత ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రిపోర్టులను వెంటవెంటనే తమకు అందజేయాలని ఆదేశించారు. ప్రతి రైతు ప్యాడి క్లీనర్ల ద్వారా తమ ధాన్యాన్ని శుభ్రం చేసి అమ్మే విధంగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి వరి కొనుగోలు కేంద్రంలో సరిపడినన్ని గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనింగ్, తూకపు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం రైస్ మిల్లర్లతో మాట్లాడుతూ ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ఆదేశించారు. ప్రతి రైస్ మిల్లరు ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. తరుగు పేరుతో రైతుల నుంచి అధిక ధాన్యాన్ని సేకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ కిరణ్ కుమార్, డీఎం వేణుగోపాల్, మిల్లర్లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో..

# లోటుపాట్లు లేకుండా చేపట్టాలి

**అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్..**



**భైంసా, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం భైంసా మండలం వానల్ పాడ్ గ్రామంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంటను అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యపు మద్దతు ధర, తేమశాతం వివరాలు, రైతు సహాయ కేంద్రం యొక్క నంబరు తదితర వివరాలు తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రైతులు నుంచి ఆధార్, బ్యాంక్, పట్టా పాస్ బుక్ తదితర జిరాక్స్ కాపీలను తీసుకొని త్వరితగతిన ధాన్యం అమ్మిన డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైసుమిల్లులో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని పకడ్బందీగా భద్రపరచాలన్నారు. అనంతరం భైంసా మండలంలోని పెండ్ పల్లి గ్రామంలో పిఏసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘం) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. నిర్ణీత తేమశాతం పొందగానే రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించి వెంట వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సేకరించిన ధాన్యానికి సంబంధించి రైతులకు రసీదుని ఇవ్వాలని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి సంబంధించి రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో

# తాళం వేసిన ఇంట్లో చోరీ

**నగదుతో పాటు, విలువవైన కార్డులను దొంగిలించిన బాధితుల ఫిర్యాదు**

**ఖానాపూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. ఖానాపూర్ ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న రాజేశ్వర్ గౌడ్ యొక్క తన ఇంటి పై భాగం పోర్షన్లో గల గదికి తాళం వేసి కింది గదిలో పడుకోగా శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళంను పలగొట్టి ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాలుపడ్డారు. ఇంట్లో ఉన్న పర్సులోని నగదు పది వేల రూపాయలను, తన కొడుకుకు సంబంధించిన ఇతర కార్డులను, దొంగలిచారు. అదే కాలనీలోనే కొంత దూరంలో ఉన్న తాళం వేసిన ఇండ్లల దొంగతనానికి పాలు పడ్డారు. కానీ వారి ఇండ్లలో ఎటువంటి విలువైన వస్తువులు గాని నగదు గాని దొంగలించబడలేదాని ఎస్ఐ తెలిపారు. ఇట్టి విషయమై రాజే శ్వర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జి. రాహుల్ గైక్వాడ్, క్లూస్ టీం చోరీ జరిగిన ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించినారు. ఫిర్యాదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..**

**నిర్మల్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
గ్రూప్-3 పరీక్షలు, సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో ఈ నెల 18న (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అధికారులు, సిబ్బంది గ్రూప్-3 పరీక్షల నిర్వహణ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విధులలో ఉన్నందున అధికారులెవరు అందుబాటులో ఉండరని తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఈ సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటన తెలిపారు.



# అండగా ఉంటా..అధైర్య పడొద్దు



**ఇంద్రవెల్లి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ముందుర ఉన్న ఓ దుకాణం ఇటీవల విద్యుత్ ఘాతానికి గురై పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ విద్యుత్ ఘాతానికి గురైన దుకాణాన్ని పరిశీలించారు. బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వపరంగా వచ్చే సహాయాన్ని బాధిత కుటుంబానికి త్వరగా అందేలా చర్యలు చేపడతామన్నారు. ఎమ్మార్వోతో మాట్లాడి బాధితుల వివరాల ను నమోదు చేయాలని ఆదేశించారు. వారి వెంట అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**ఇంద్రవెల్లి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోమాసే వెంకటరావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వారి ఇంటికీ వెళ్లి పరామర్శించారు. రిమ్స్ డైరెక్టర్ తో ఫోన్‌లో మాట్లాడి, వెంకటరావు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుకున్నారు. ఈ సందర్బంగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.





## గ్రూప్-3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**మంచిర్యాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలో ఆది, సోమవారం జరిగే గ్రూప్- 3 రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు డీసీపీ భాస్కర్ తెలిపారు. మంచిర్యాల, బెల్లంపల్లి సబ్ డివిజన్ల పరిధిలో 48 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్, ఇంటర్ నెట్ సెంటర్స్ మూసివేయాలన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి దగ్ధమైన గడ్డి వ్యాన్

**జన్నారం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
విద్యుత్ తీగలు తగిలి గడ్డి వ్యాన్ దగ్ధమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. జన్నారం మండల కేంద్రానికి చెందిన రవి శనివారం ఐచర్ వ్యాన్‌లో గడ్డివాముతో దేవుని గూడ కెనాల్ మీదుగా వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి ఐచర్ వ్యాన్ కాలిపోయింది. మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేసిన రవి గాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పి వేసే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే ఐచర్ వ్యాన్ పూర్తిగా దగ్ధమైంది. ఐచర్ వ్యాన్ దగ్ధంవడంతో దుర్గం రవి దంపతులు,కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.







# గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం కృషి

**ఇంద్రవెల్లి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మారుమూల గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఇంద్రవెల్లి మండలంలోని ధన్నోర(బి)గ్రామంలో జరిగిన కాల కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు విట్టల్ రుక్మిణి దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాటగుడా గ్రామంలో ఇటీవల మృతి చెందిన గేడం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. తదనంతరం గ్రామస్తులకు సమావేశం గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రధానంగా నీటి సమస్య ఉందని గ్రామస్తులు ఎమ్మెల్యేకు తెలిపారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆర్ డబ్ల్యూ ఎస్ జేఈ తో ఫోన్‌లో మాట్లాడి ఎండాకాలం రాకముందే గ్రామస్తులకు నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఏకలవ్య పాఠశాలలో సైతం నీటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు చేపడుతుందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. భారతదేశ భిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని అన్నారు.తరతరాలుగా ఆచరిస్తూ వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని దేవుడుని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కోనప్ప



**బెజ్జూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండలకేంద్రానికి చెందిన ముగ్గురు యువ కులు మోయిజ్, ఇర్షాద్, జాహీర్అలీ ఇటీవల ప్రాణహితనదిలో గల్లంతై మృత్యువాతపడగా శనివారం మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప బాధి తకుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంటనాయకులు వెంకన్న, బషరత్‌ఖాన్, అమీ రుద్దీన్, సకారాం, నరేందర్‌గౌడ్, జాహీద్ హుస్సే న్, శ్రీనివాస్, వెంకన్న, ఇస్తారి, రవిఉన్నారు. పెంచికలపేట మండలకేంద్రంలో సీని యర్‌నాయకుడు శేఖర్‌తండ్రి లస్మయ్య అనా రోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను మాజీఎమ్మెల్యే కోనేరుకోనప్ప పరామర్శించారు. అలాగే ఆగర్‌గూడలో నాయకుడు సకారాం కోడలు అనూషఅనారోగ్యంతో మృతచెందగా వారి కుటుంబసభ్యులను, ఎల్లూరు సీనియర్ నాయకుడు దయాకర్‌గౌడ్ తల్లిబాయక్క అయి దు రోజులక్రితం మృతిచెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయనవెంట శ్రీనివాస్, రాజన్న, సంజీవ్ ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలి

### కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కాగజ్‌నగర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రజలకు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం కాగజ్‌నగర్ పట్టణం తోపాటు మున్సిపాలిటీ, మండలంలోని గ్రామాల్లో పర్యటించారు. సిర్పూర్ నియోజకవర్గంలోని దాహేగాం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు చెల్లింపులు చేస్తున్నట్టు చెప్పారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందన్నారు. వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు, నీడ, గన్నీ సంచులు, తార్పాలిన్ అందుబాటులో ఉంచడంతోపాటు తేమ, తూకం, యంత్రాలు, ఇతర అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.






# మహిళల అభివృద్ధికే ప్రభుత్వం పెద్దపీట

**ఇంద్రవెల్లి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 20మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే రాష్ట్రమంతటా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ అందిస్తున్నామన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి,మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక,ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుటుంబ కులగణన సర్వేకు ప్రజలంతా సహ కరించాలన్నారు. సర్వేపై సామాజిక మధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని అన్నారు.ప్రతి ఒక్కరూ సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.రాబోవు రోజుల్లో సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందని పేర్కొన్నారు. ఎంపీడీఓ, ఎంఆర్ఓ, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# అసంపూర్తి దారిలో అవస్థల ప్రయాణం

## దుమ్ముతో జనం బేజారు - అసంపూర్తి రోడ్డు పనులతో వాహనదారులకు ఇబ్బందులు - పట్టించుకోని సంబంధిత అధికారులు



**ఇచ్చోడ, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడకు వన్నె వచ్చేలా చేపట్టిన ప్రధానరోడ్డు విస్తరణ పనులు నత్తకు నడక నేర్పేలా కొనసాగుతున్నాయి... పనులు ప్రారంభమైనప్పటి నుంచి నేటికీ అసంపూర్తిగా ఉన్నాయి.. నిలిచి రోడ్డు పనులతో నిత్యం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై భారీ వాహనాలు వెళ్తున్న సమయంలో విపరీతంగా దుమ్ములేస్తుండడంతో జనాలు బేజారవుతున్నారు. ఈ ప్రయాణ కష్టాలు ఎన్నాళ్లు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము కారణంగా పాదచారులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితులు దాపురించాయి. మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా జరుగుతుండడంవల్ల వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు విస్తరణ పనులను అసంపూర్తిగా నత్త నడకన కొనసాగిస్తుండడం వలన వివాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. ప్రాణాలను పరి చేతిలో పెట్టుకొని రోడ్డుపైన ప్రయాణాన్ని సాగిస్తున్నామని ఇప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని వాహనదారులు వాపోతు న్నారు. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు పనులను తరగతి లో పూర్తి చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

పేదింటి అమ్మాయి చదువుకు..

## అమెరికా స్వచ్ఛంద సంస్థ చేయూత



**బోథ్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
బోథ్ పట్టణం బెడ బుడుగ సంఘం కాలనీ కి చెందిన టెకులపల్లి మౌనికకు బీఎస్సీ నర్సింగ్‌లో సీట్ వచ్చింది. మౌనిక తండ్రి లేడు, అమ్మ కూలి పనులు చేస్తు చదివిస్తోంది. తన కూతుర్ని చదివించాలని తపనతో దాతల సహాయం కోరింది. సోషల్ మీడియాతో పాటు పలు పత్రికలలో లో ఈ వార్త ప్రచురించబడింది. బోథ్ కు చెందిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరుపున సోషల్ మీడియా లో షేర్ చేయడం జరిగింది. సోషల్ మీడియా లో పెట్టిన పోస్ట్ చూసి అమెరికా కు చెందిన ఫిలడెల్ఫియా తెలంగాణా అసోసియేట్ వారు స్పందించి మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్‌కు మౌనిక చదువు కొరకు కావలసిన అమౌంట్ ను పిటిఏ సంస్థ ద్వారా అందిస్తామని కబురు పంపడంతో అనిల్ కుమార్ మౌనిక కు సమాచారాన్ని అందించి దగ్గరుండి స్వచ్ఛంద సంస్థ ద్వారా వచ్చిన 50000 డబ్బు చెక్కును మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్,ప్రముఖ స్టడీ సర్కిల్ నిపుణులు రమణ గౌడ్, అల్లం సాయి కృష్ణ చేతుల మీదుగా మౌనికకు అందజేశారు. పేదింటి అమ్మాయి చదువుకు సహకరించిన అనిల్ కుమార్‌ను పలువురు అభినందిస్తున్నారు.

## అయ్యప్ప ఆలయంలో పడిపూజ

**బెల్లంపల్లి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శనివారం రోజు అయ్యప్ప దేవాలయం లో ఉదయం గణపతి హెూమం, గణపతి పూజ, శివార్చన, తోపాటు అయ్యప్ప ఆలయంలో హారతి కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు ఆలయంలోని ధ్వజస్తంభం వద్ద పతాక ఆవిష్కరణమహెూత్సవాన్ని అయ్యప్ప భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసంతపున కార్యక్రమాన్ని అయ్యప్ప దేవాలయ సమీపంలో అయ్యప్ప మాల ధారణ స్వాములకు అన్నసంతర్పణ తో పాటు భక్తులకు సైతం సుమారు 600 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శనివారం సాయంత్రం పడిపూజ మహెూత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా అయ్యప్ప మాల ధారులు అయ్యప్పకు సంబంధించిన భక్తి పాటలతో పలువురు భక్తులు పాడిన పాటలు అలరించాయి. అనంతరం స్వామివారికి 18 మెట్ల పూజ కార్యక్రమం నిర్వహించి హారతి కార్యక్రమంతో పూజాథి కార్యక్రమాలు ముగిశాయి. అల్పహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు చైర్మన్ సాంబశివరావు జన రల్ సెక్రెటరీ ఉడుత రాజన్న కోశాధికారి రాళ్ల బండి లక్ష్మణ్ అర్చకులు కుటుంబరావు, కోటేశ్వరరావుతో పాటు గురు స్వాములు కోడి రమేష్, పేరాల రాజమల్లు, చింతం రవికుమార్, బొడ్డు రామకృష్ణ, కోడి సురేష్, చంద్రయ్య, రామాచారి, బోరుకుటి లక్ష్మణ్, కారుకూరి సదానందం, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్షలకు పటిష్ట బందోబస్తు

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం



**ఆదిలాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో ఆదివారం, సోమవారం గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నారు. ఇందుకు పోలీస్ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో సిబ్బందికి విధులపై మార్గ నిర్దేశం చేశారు. గ్రూప్-3 పరీక్షల నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అభ్యర్థులు హాల్ టికెట్ లో సూచించిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ముందే చేరుకోవాలన్నారు. విధులు నిర్వర్తించే వారు గుర్తింపు కార్డులను కలిగి ఉండాలన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతంలో ప్రజలు గూమికూడరాదని, 500 మీటర్ల దూరం వరకు ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచరాదని కోరారు. జిల్లా వ్యాప్తంగా 29 కేంద్రాల్లో 10,255 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు ఎప్పీ బి.సురేందర్ రావు, గ్రూప్ 3 నోడల్ అధికారి జగ్రాం, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సీఐలు, ఎస్సైలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలను

## సందర్శించిన ఎమ్మెల్యే

**మంచిర్యాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని సాయికుంటలో గల గిరిజన బాలిక అశ్రమ పాఠశాలను శనివారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు సందర్శించారు. ఇటీవల ఆహారం వికటించి అస్వస్థతకు గురై కోలుకున్న విద్యార్థినులతో మాట్లాడి వారి క్షేమసమాచారాన్ని తెలుసుకున్నారు. విద్యార్థినుల కోరిక మేరకు రూ.50వేల విలువ గల స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలను విరాళంగా అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భోజనం విషయంలో రాజీ వద్దన్నారు. వారికి రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందిస్తామన్నారు. ప్రభుత్వం ఆ దిశగా ఆశ్రమ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల మెస్ చార్జీలను పెంచిందన్నారు. జిల్లా కేంద్రంలోని గోదావరి నదీ తీరంలో రూ.4 కోట్లతో నిర్మిస్తున్న వైకుంఠధామం నిర్మాణ పనులను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పయ్యావుల ముని, ఎంఈ మసూద్ అలీ, ఏఈ రాజేందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కాలేజీ పనులు ప్రారంభం..

### మంచిర్యాల సాయికుంటలో రూ.40 కోట్లతో నర్సింగ్ కాలేజీ నిర్మాణం

**మంచిర్యాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల సాయికుంటలో రూ.40 కోట్లతో నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగం రావు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచిర్యాల మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కాలేజీ నిర్మిస్తున్నామన్నారు. ప్రస్తుతం మార్కెట్ యార్డులో మెడికల్ కాలేజీ పక్కన నర్సింగ్ కాలేజీ నిర్వహిస్తున్నామన్నారు. సొంత భవనం నిర్మాణంతో సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ సుజాత, మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేష్, నస్పూర్ మున్సిపల్‌చైర్మన్ సుర్మిళ్ల వేణు, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బోనాల పూజలు...

**బెజ్జూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలోని భరే గూడా గ్రామంలో శివ మల్లన్న బోనాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడ రాకేష్, బిజెపి నాయకులు తేలి బాపు,నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మావోయిస్టులు కుట్రను ఛేదించిన గడ్చిరోలి పోలీసులు

**మంచిర్యాల, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మావోయిస్టులు కుట్రను గడ్చిరోలి పోలీసులు ఛేదించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విధ్వంసం సృష్టించేందుకు మావోల ప్లాన్ చేశారు. పార్లకోట నదిపై బ్రాహ్మఘడ్-తాడ్‌గన్ మధ్య బ్రిడ్జిని పేల్చేందుకు మందుపాతరలు అమర్చారు. విషయం పసిగట్టిన పోలీసులు.. బాంబ్ స్క్వాడ్ బృందంతో వాటిని నిర్వీర్యం చేశారు. మావోయిస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి సహకారం అందిస్తున్న దాతలు

**జన్నారం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని నిరుపేద యువతి మేకల శ్రీవాని వివాహం నిశ్చయమైంది. ఈ విషయం తెలుసుకున్న 1998-1999 పూర్వ విద్యార్థులు 15 వేల రూపాయలను అందజేశారు. మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 25కేజీల బియ్యం, రాంనగర్ కు చెందిన పిల్లి సుజాత మల్లయ్య దంపతులు వంట పాత్రలు, తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంఘం నాయకుడు సాయినీ ప్రసాద్ నేత ఐదువేల రూపాయలు, గోలి రాము, నరేందుల గోపాల్,కొంతం సుధాకర్,1994-95కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు 3000 అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, మల్లేష్, శివరామకృష్ణ, శీను, సురేందర్, రఘు, కృష్ణ. మల్లయ్య, శ్రీనివాస్, మోహన్, విక్రం, చందు, ఎన్ మహేందర్, గోలి వెంకటపణిరాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి లింగన్న గౌడ్, చంద్ర శేఖర్, ప్రచార కార్యదర్శి వెంకట్ పాల్గొన్నారు.



ప్రభాత సమాచారం
MOVIE TIME

ఆదివారం । 17 నవంబర్ । 2024



## నార్త్ లో ఓజీ మేనియా..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ దర్శకుడు సుజిత్ తో చేస్తున్న సాలిడ్ యాక్షన్ ఎంటర్టైనర్ సినిమా ఓజి పై మన దగ్గర ఎంత హైప్ ఉందో అందరికీ తెలిసిందే. కానీ ఇపుడు ఇది నార్త్ లో కూడా ఓ రేంజ్ వినిపించడం వైరల్ గా మారింది. పవన్ నేడు మహారాష్ట్రలో ఓ మీటింగ్ నిమిత్తం వెళ్లగా అక్కడ స్పీచ్ లో కూడా ఆడియెన్స్ నుంచి ఓజి నినాదాలు వినిపించాయి. దీనితో అక్కడ కూడా ఓజి రెస్పాన్స్ ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. ఆల్రెడీ ఈ సినిమాని పాన్ ఇండియా భాషల్లో విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. దీనితో నార్త్ లో కూడా ఓజి హైప్ బాగానే ఉందని చెప్పాలి. ఈ మ్యానియా చూసి మేకర్స్ కూడా ఫన్ పోస్ట్ లు సోషల్ మీడియాలో వేస్తున్నారు.




## 24 గంటల్లో 10 మిలియన్ వ్యూస్..

నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ లు హీరోయిన్స్ గా దర్శకుడు బాబీ కొల్లి తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ సినిమా డాకు మహరాజ్. టైటిల్ రివీల్ చేస్తూ మేకర్స్ ఒక టీజర్ ని వదిలారు. బాలయ్య నుంచి రీసెంట్ టైం లో ఏ సినిమాకి కూడా అందుకోని విధంగా 9 మిలియన్ వ్యూస్ ని ఆల్రెడీ క్రాస్ చేసిన 24 గంటల్లోపే 10 మిలియన్ వైపు దూసుకెళ్తుంది అని చెప్పాలి. మొత్తానికి అయితే ఈ సినిమాపై ఉన్న హైప్ కి ఇది నిదర్శనం అనే చెప్పాలి. ఇక ఈ భారీ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు.



## దనుష్ x నయన్



సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం నయనతార పోస్ట్ చేసిన ఓ ఓపెన్ లెటర్ పెద్ద దుమారం రేపుతోంది. స్టార్ హీరో ధనుష్‌పై నయనతార పలు ఆరోపణలు చేస్తూ ఈ లెటర్‌ను తన సోషల్ మీడియా అకౌంట్స్‌లో పోస్ట్ చేసింది. నయనతార జీవితంపై ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ఓ డాక్యుమెంటరీలో ఒక స్టార్ హీరోయిన్‌గా ఎలా ఎదిగింది అనే విషయాలను ప్రేక్షకులకు చూపెట్టారు. నేనూ రౌడీ నే అనే సినిమాను ధనుష్ ప్రొడ్యూస్ చేయగా విఘ్నేష్ శివన్ డైరెక్ట్ చేశాడు. ఈ సినిమాలో విజయ్ సేతుపతి, నయనతార లీడ్ రోల్స్‌లో నటించారు. అయితే, ఇప్పుడు ఈ సినిమాలోని ఓ మేకింగ్ సీన్ నయనతార డాక్యుమెంటరీలో దర్శనమిచ్చింది. ఈ డాక్యుమెంటరీలో తన సినిమాకు సంబంధించి ఎలాంటి సీన్స్ ఉండకూడదని గతంలోనే ధనుష్ కండీషన్ పెట్టాడు. మేకర్స్ అలాంటివేమీ లేకుండా జాగ్రత్త పడ్డారు. ఇప్పుడు ఇందులోని 3 సెకన్ల మేకింగ్ సీన్ కనిపించడంతో ధనుష్, ఈ డాక్యుమెంటరీ మేకర్స్ నుండి రూ.10 కోట్లు నష్ట పరిహారంగా డిమాండ్ చేస్తున్నాడు. ఇదే విషయంపై నయనతార మండిపడుతూ ఓపెన్ లెటర్ రాసుకొచ్చింది. ధనుష్ లాంటి యాక్టర్స్ స్వయంకృషితో ఎదిగిన తనలాంటి హీరోయిన్లను చాలా చిన్నచూపు చూస్తున్నారని.. తమిళ ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్లు ధనుష్ గురించి చెడుగా చెబుతున్నా, తాను పట్టించుకోలేదని.. కానీ ఇప్పుడు ఇలా తన చీప్ బిహేవియర్‌తో ఆయన తన బుద్ధిని చాటాడని రాసుకొచ్చింది. ప్రస్తుతం ధనుష్-నయనతారల వ్యవహారం కోలీవుడ్‌ను షేక్ చేస్తోంది.

## రేపే పుష్ప ట్రైలర్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లేటెస్ట్ మూవీ 'పుష్ప-2' కోసం దేశవ్యాప్తంగా ప్రేక్షకులు ఏ రేంజ్‌లో వెయిట్ చేస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమా నుండి మోస్ట్ అవైటెడ్ ట్రైలర్‌ను రేపు సాయంత్రం 6.03 గంటలకు రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ఇప్పటికే వెల్లడించింది. అయితే, ఈ ట్రైలర్‌తో ఊచకోత ఖాయమని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. ఈ ట్రైలర్ అన్ని రికార్డులను వేటాడటం చూస్తారని వారు చెబుతున్నారు. ఇదే విషయాన్ని వారు ఇప్పుడు సరికొత్త పోస్టర్‌తో వెల్లడించారు. పుష్పరాజ్ రెండు గొడ్డలను పట్టుకుని విధ్వంసాన్ని సృష్టిస్తున్నట్లుగా ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. చిత్ర ట్రైలర్‌ను పాట్నా నగరంలో గ్రాండ్ గా లాంచ్ చేసేందుకు చిత్ర యూనిట్ భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సినిమాలో అందాల భామ రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.




### బ్రహ్మం గారు చెప్పిన కాలజ్ఞానం నిజమవుతుందా..?

## బెజ్జూరులో వింత దూడ జననం

**బెజ్జూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వింత సంఘటన వెలుగు చూసింది. సృష్టికి విరుద్ధంగా ఓ గేదెకు వింత దూడ జన్మించింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా మూడు నాలుకలతో దూడ జన్మించడం అందరినీ విస్మయానికి గురి చేసింది. శనివారం ఉదయం బెజ్జూరు మండల కేంద్రానికి చెందిన మేకల పర్వతాలుకు చెందిన గేదె మూడు నాలుకలతో ఉన్న వింత దూడకు జన్మిచ్చింది. దీంతో కంగారు పడిన రైతు మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్‌కు సమాచారం ఇచ్చాడు. ఈ సంఘటనపై స్పందించిన డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ.. జన్యుపరమైన లోపంతోనే ఇలాంటి వింత జననాలు సంభవిస్తాయని తెలిపారు. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశువులు ఎదకు వచ్చినప్పుడు మందలో వదలకుండా, పశు వైద్యశాలకు తరలించాలని చెప్పారు. మందల్లో ఇతరత్రా మగ పశువులతో కలవడం వల్ల ఇలాంటి జన్యు లోపాలు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ పశు వైద్యశాలల్లో పశువులకు వీర్యం అందుబాటులో ఉందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కాగా, ఈ దూడను చూసేందుకు మండల ప్రజలు రైతు మేకల పర్వ తాలు ఇంటికి క్యూ కట్టారు. దూడను చూసిన ప్రజలు బ్రహ్మం గారు చెప్పిన కాలజ్ఞానం నిజమవుతుందని అభిప్రాయపడుతున్నారు.

## విద్యుత్ వైర్లు, ఐచర్ వ్యాన్ దగ్ధం

**జన్నారం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కడెం ప్రధాన కాలువపై విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదవశస్తూ ఐచర్ పూర్తిగా వ్యాన్ దగ్గర అయింది. శనివారం మండల కేం ద్రంలోని రవి అనే వ్యక్తి ఐచర్ వ్యాన్ వరి గడ్డి లోడుతో మండలంలోని దేవునిగూడ ఇందన్ పల్లి గ్రామాల మధ్య కడెం ప్రధాన కాలువపై నుండి వెళుతుండగా విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదం జరిగింది. అగ్ని మాపక సిబ్బంది ప్రాంతానికి చేరుకుని మంటలను ఆర్పారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరుగిందని వారు అన్నారు.

## గుడుంబా తయారు చేస్తే చర్యలు

**వేమనపల్లి, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
గుడుంబా తయారు చేసిన, అమ్మిన కఠి న చర్యలు తీసు కుంటామని చెన్నూరు రూరల్ సిఐ సుధా కర్ అన్నారు శనివారం మండలంలోని బుయ్యారంలో సీఐ సుధాకర్, నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు సరియైన పత్రాలు లేని 33 ద్విచక్ర వాహనాలకు జరిమానాను విధించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ ప్రజలు శాంతియుతంగా ఉండాలని గుడుంబా, జూదం, పేకాట, గంజాయి, ఇతర మారక ద్రవ్యాలు, నిషేధిత పదార్థాలకు దూరంగా యువత ఉం డాలని మూఢనమ్మకాలను నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## 19న కొలామీ వికీపీడియా శిక్షణ శిబిరం

**ఉట్నూర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో బోలి చేతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికీపీడియా స్వేచ్ఛ విజ్ఞాన సర్వస్వము కొలామీ వికీపీడియా శిక్షణ శిబిరాన్ని 19న నిర్వహిస్తున్నామని బోలి చేతో ఫౌండేషన్ బోర్డు సభ్యులు ఆత్రం మోతిరామ్, సీ డాం వరప్రసాద్ లు తెలిపారు. శనివారం ఉట్నూరు మండల కేంద్రంలోని ప్రెస్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉట్నూరు మండల కేంద్రంలోని గిరిజన భవనములో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణ శిబిరంలో తెలంగాణ గ్రామీణ వ్యాసాలకు సంబంధించిన సమాచారాన్ని కొలామీ వికీపీడియాలో చేర్చడం జరుతుందని కావున యువత అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ శిబిరాన్ని విజయవంతంచేయాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలి

### అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి



**పెంచికల్‌పేట్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం మండలంలోని చెడువాయి, పెంచికల్ పేట్, క్లస్టర్ లను, కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనకి నిర్వహించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లను ఈ సందర్భంగా పరిశీలించి తగు సూచనలు చేశారు పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూప్రకారంగా భోజనం వడ్డించాలని వంటలను పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని అలాగే తగు సూచనలు చేశారు అలాగే సమగ్ర కుటుంబ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల, మహిమూద్ అలీ,తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కొమురయ్య మనోహర్, మనీషాలు శివ,శ్రీవిధ్య, శ్రీధర్, రామకృష్ణ, సీనియర్ ఇన్స్ట్రక్టర్ నవీన్, సెక్రటరీ సత్యనారాయణ గౌడ్,సెంటర్ ఇన్చార్జులు రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు



**ఆసిఫాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కొనసాగుతున్నాయి. మూడోరోజైనా శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయ బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయాలను మంచి స్నేహితులుగా ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు ఎస్ ప్రసాద్, చంద్ర శేఖర్, ఉదయ్ కిరణ్, నాయకుడు అమర్ బిన్ హైమద్, లైబ్రేరియన్స్ సదానందం, ప్రవీణ, స్వర్ణలత, సతీదేవి, వెంకటరమణ. స్వీపర్ సలీం, రామయ్య పాల్గొన్నారు.

## కవ్వాల్ అభయారణ్యంలో విద్యార్థులు క్షేత్ర ప్రదర్శన






**జన్నారం, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
శనివారం ఐవిహై పాఠశాలల యాజమాన్యం చైర్మన్ పసుల మహేష్, డైరెక్టర్ పసుల జయ శ్రీ, కో చేర్మెన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ కోల మాలతిల ఆధ్వర్యంలో విద్యార్థులను జన్నారం దగ్గర దట్టమైన అడవి అయిన కవాల్ రిజర్వు సఫారీకి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల చేర్మెన్ మరియు డైరెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంబంధిత క్షేత్ర పర్యటన ద్వారా వారిలో ఉన్న అంతర్గత నైపుణ్యాలు వెలికితీయవచ్చని ప్రకృతి, పర్యావరణ వ్యవస్థను అన్వేషించి అడవులలో ఉండే గిరిజనుల జీవన విధానం గురించి వన్య ప్రాణుల ఆవాసాలు, వాటి పరిరక్షణ వాటి మొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు చెప్పారు. పులులు, వన్యప్రాణుల సంరక్షణ ప్రత్యక్షంగా చూసి అనుభూతి పొంది ఆసక్తికరమైన ఎన్నో కొత్త విషయాలు తెలుసుకుంటారని పాఠశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ విధంగా విద్యార్థులు సైన్స్, సోషల్ సబ్జెక్టకి సంబంధించి అనేక రకాల అడవి జంతువుల గురించి ప్రజల జీవన విధానం గురించి, మానవుడికి అవసరమైన ఎన్నో ముడి పదార్థాలు మనకు అడవుల నుండి లభిస్తున్నాయని చెట్లు నాటడం వల్ల కలిగే లాభాలను భూతాపం గురించి , భూ వైవిద్యం గురించి తెలుసుకున్నారు. అనంతరం ప్రకృతి సమక్షంలో పర్యావరణాన్ని రక్షిస్తే అది మనకు వంద రెట్లు తిరిగి ఇస్తుందని అటవీ శాఖ అధికారులు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అటవీ శాఖ అధికారులు సుష్మారావు విద్యార్థులకు అడవి గురించి వివరించడంతో విద్యార్థులు ఆసక్తితో తిలకించారు. ఎస్.తిరుపతి డిఆర్ఓ పి.మధుకర్ ఎఫ్.ఎస్.ఓ చింతగూడ, జెలాల్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు, నిర్బంధాలను అరికట్టాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జర్నలిస్టులపై దాడులు నిర్బంధాలు పెరిగిపోతున్నాయని, జర్నలిస్టులపై దాడులు నిర్బంధనాలను అరికట్టేందుకు వెంటనే జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా శనివారం టియుడబ్ల్యూజే కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకుండా పోతుందని వాపో యారు. జర్నలిస్టులకు 1955లో ఆనాటి పార్లమెంటు చేసిన చట్టం నేడు మరింత పటిష్టంగా తయారు చేయాల్సిన బదులు అందుకు విరుద్ధంగా చేయడం ఆందోళనకరంగా ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టు రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే సంఘ నాయకులు హరికృష్ణ, సురేష్ చారి, శ్రీధర్, వారణాసి శ్రీనివాస్, రాధాకృష్ణ చారి, మిలిన్ కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ నిసార్, ఎండి అహ్మద్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే (ఐజెయూ)జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, రిపోర్టర్ రాధాకృష్ణ చారిలను ఘనంగా సన్మానించారు.



## విద్యార్థులు గణితం, సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలి



**కాగజ్‌నగర్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు గణితము,సైన్స్ రంగంలో ఆసక్తిని కలిగించేల బోదించాలని మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. కాగజ్‌నగర్‌లోని పురపాలక సంఘ కార్యాలయంలో మొబైల్ సైన్స్ ల్యాబ్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి వాసాల ప్రభాకర్ ముఖ్య అథితిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థిలో తార్కిక ఆలొచనను పెంచడానికి ఈ ప్రయోగశాల ను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ మాట్లాడుతూ, మొబైల్ సైన్స్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకుగణితము, సైన్స్ మూలభావనల పైన శిక్షణ ఇవ్వడము జరుగుతుందని తెలిపినారు.విద్యార్థులలొ మూల భావనలు బొదించునపుడు విద్యర్థులలో తార్కిక ఆలోచన,పరిశీలన శక్తి, శాస్త్రీయ వైఖరులు పెంపొందించేలా కృషి చేయాలని కోరారు.మున్సిపల్ కార్యాలయంలో గత ఆరు రోజులుగా కాఘజ్నగర్ డివిజన్ గణిత మరియు సైన్సు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొబైల్ సైన్స్ ల్యాబ్ లోని పరికారాలపైన డివిజన్ లోని సైన్స్ ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. రిసోర్స్ పర్సన్స్ గా దుర్గమ్ మోహన్, మహమ్మద్ సాబీర్, తిరుపతయ్య, లక్ష్మి ప్రసన్న, శాంతి కుమార్, దుర్గాప్రసాద్‌లు వ్యవహరించారు.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వార్తలు
11 | ఆదివారం । 17 నవంబర్ । 2024
https: epaper.prabhathasamacharam.com



# మోడీ, షిండేలను చిత్తుగా ఓడించండి

- మహా వికాస్ అఘాడి కూటమికి పట్టం కట్టండి
- మోడీ, ఆదాని కలిసి ముంబాయిని ఆగం చేశారు
- ఛత్రపతి శివాజీ వారసులం మనమే..
- మహా వికాస్ అఘాడి కూటమి
- అధికారంలోకి వస్తే మహారాష్ట్రలో తెలంగాణ తరహా ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం
- రాజురా ఎన్నికల సభలో సీఎం రేవంత్ రెడ్డి








(మహారాష్ట్ర నుంచి ప్రభాతసమాచారం ప్రత్యేక ప్రతినిధి)

మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరింది. వివిధ రాజకీయ పక్షాలు ప్రచారంలో ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాకు సరిహద్దుల్లో ఉన్న నియోజక వర్గాల్లో తెలంగాణ నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు. శనివారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాజురా, చంద్రపూర్, డిగ్రెస్ నియోజకవర్గాల్లో నిర్వహించిన ఎన్నికల సభలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని 12 గ్రామాలు రాజురా నియోజకవర్గం పరిధిలోకి వస్తున్నాయి. ఈ గ్రామాలపై రెండు రాష్ట్రాల వివాదం కొనసాగుతుంది. వివాదం పై కోర్టులో నడుస్తుంది.. అయితే రెండు రాష్ట్రలు అవి తమ గ్రామాలు గానే భావిస్తున్నాయి. రెండు రాష్ట్రాల పాలన ఈ గ్రామాల్లో సాగుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఓటేసిన ఆ గ్రామాలు ఇప్పుడు మహా రాష్ట్రలో జరుతున్న ఎన్నికల్లో రాజురా నియోజక వర్గంలో ఓటు హక్కు వినియోగించుకో బోతున్నారు. ఆసక్తి కరంగా సాగుతున్న మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి (కాంగ్రెస్-ఎన్ సిపిశివసేన) కూటమి ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం రాజురలో ఎన్నికల సభలో మాట్లాడి ఓటర్ లను ఆకట్టుకొన్నారు. ప్రధాని మోదీపై నిప్పులు చేరిగారు. మోదీ ఆదానితో కలిసి వాణిజ్య రాజధాని ముంబై ను దివాలా తీశారనిదుయ్యబట్టారు. ముంబై మురికివాడల్లో కార్మికులు, కూలీలు దౌర్భాగ్య పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.

మహారాష్ట్రలో మహా వికాస్ ఆగాడి కూటమిని గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న ఆరు గ్యారెంటీ పథకాలను పక్కా అమలు చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దివంగత శివసేన అధిపతి, మరాఠా యోధుడు చత్రపతి శివాజీ, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ కన్నకలలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కూటమి ముందుంటుందన్నారు. బాల్ టాక్రే పార్టీకి మోసం చేసి వెన్నుపోట్లతో శివసేన ను చీల్చి బీజేపీతో జత కట్టిన సీఎం ఏక్?నాథ్? షిండేను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మోదీ.. గుజరాత్ 20 ఏళ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో సమాధానం చెప్పాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. శివాజీ, అంబేద్కర్ అసలు వారసత్వ పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. మరొకసారి బీజేపీ కూటమిని గెలిపిస్తే ముంబైతో పాటు మహారాష్ట్ర అధోగతి పాలవుతుందని హెచ్చరించారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతుల ఖాతాలో జమ చేశామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. పది నెలల్లోనే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని సీఎం అన్నారు. మహారాష్ట్ర సీఎంకు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని, ముంబై వేదికగా తాను వస్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో ఆడపడుచులందరూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, ఇప్పటికే రూ 3,600 కోట్లు ఆర్టీసీకి చెల్లించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొని ప్రజలను మోసం చేసిన కేసీఆర్ పత్తలేకుండా పోయిండని సీఎం రేవంత్ అన్నారు. వేలకోట్ల ప్రజా సొమును దుర్వినియోగం చేసిన ఘనత కేసీఆర్?కి దక్కిందని, ఆయనను ఇప్పుడు ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి గెలిపిస్తే 6 గ్యారంటీ పథకాలు పక్కా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాజుర అభ్యర్థి సుభాష్ గోటెను గెలిపించాలని కోరారు.





## సబ్ కా సాత్... సబ్ కా వికాస్..

# ఎన్డీఏ కూటమితోనే సాధ్యం

### మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**ముథోల్, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
సబ్ కా సాత్...సబ్ కా వికాస్, బాల్ ఠాక్రే ఆశయాలు ఎన్డీఏ కూటమితోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా నాందేడ్ జిల్లా డెగ్లూర్, పాలజ్‌లలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లా డారు. శివాజీ, అంబేద్కర్ పుట్టిన గడ్డపై అడుగుపెట్టడం ఆనందంగా ఉందన్నారు. ఎన్డీఏ పాలనలో గత 10 సంవత్సరాలుగా సుఖన్య సమృద్ధి, పీఎం కిసాన్ లాంటి ఎన్నో పథకాలు, రోడ్లు, భవనాలు లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. మోడీ పాలనలో దేశం అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారవుతుందన్నారు. బోకర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జయ చౌహాన్ ని, సంతుక్రవ్ అంబార్డేని ఎంపీగా గెలిపించాలన్నారు. మహారాష్ట్రలో రిజర్వేషన్ల పేరుతో రాజకీయం చేసే వాళ్లు ప్రజలను విడగొట్టి బలహీన పరచాలని చూస్తున్నారని ఆరోపించారు. కాగా నిర్మల్ జిల్లా ముథోల్ తాలూకా కుబీర్ మండలానికి మూడు కిలోమీటర్లలోని పాలజ్ లో నిర్వహించిన సభకి తెలుగు అభిమానులు భారీగా హాజరయ్యారు. సాయంత్రం లాతూర్ సభ, రాత్రి షోలాపూర్ నగరంలోని రోడ్ షోలో పవన్ పాల్గొన్నారు.

## బాసర సరస్వతీ అమ్మవారిని

# దర్శించుకున్న మంత్రి పొంగులేటి

**బాసర, నవంబర్ 16 (ప్రభాత సమాచారం)**
బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేని అభివృద్ధి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరంలోనే చేసి చూపించిందన్నారు. దాదాపు యాభై వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పటికే భర్తీ చేశారని, అలాగే ఆలయాలను కూడా ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ పవన్ చంద్ర బాసర ట్రిపుల్ ఐటీ ఇన్చార్జి వేసి గోవర్ధన్ స్థానిక కాంగ్రెస్ ముఖ్య నాయకులు మమ్మాయి రమేష్, రాందాస్, జంగం రమేష్ పాల్గొన్నారు.



